వాస్తవాలు పలుకు DD9 వార
తెలుగు దినపత్రిక
ఆదివారం 17-05-2026

## రైతులు అధైర్య పడవద్దు
## ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

- వడ్ల కటింగ్ లేకుండా కొనుగోలు చేసే నియోజకవర్గం పెద్దపల్లి.
- మక్కల కొనుగోలు వేగవంతం చేయండి.

3






# ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కొనుగోలు లేదు

- "మా పంట కొనండి సారు" అంటూ కన్నీటి వేడుకోలు
- వర్షం పడితే పండిన పంట నీటిపాలు అవుతుందనే భయం
- కొనుగోలు కేంద్రాల వద్ద పేరుకుపోయిన వరి రాశులు
- పండించిన పంట కడుపు నింపుకుంటే అప్పులు ఎలా తీర్చాలి?

2

## చేతికొచ్చిన ధాన్యంతో దిక్కుతోచని రైతన్న

- అప్పులు తీర్చలేక ఆవేదనలో రైతు కుటుంబాలు
- బ్యాంకు బకాయిలు, ప్రైవేట్ అప్పులతో అల్లాడుతున్న రైతులు

ఆరుగాలం కష్టపడ్డాడు... ఎండలో చెమటోడ్చాడు... వానలో తడిచాడు... అప్పు తెచ్చి విత్తనం వేశాడు... ఎరువులు కొనుగోలు చేశాడు... కుటుంబాన్ని కష్టాల్లో పెట్టి పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నాడు. కానీ చివరికి చేతికొచ్చిన ధాన్యాన్ని అమ్ముకునే సమయానికి రైతన్నకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. జనగామ జిల్లా వడ్లకొండ గ్రామంలో రైతులు పోలీసుల కాళ్లపై పడుతూ "మా పంట కొనండి సారు" అంటూ వేడుకున్న ఘటన రాష్ట్రవ్యాప్తంగా రైతు జీవితంలోని విషాదాన్ని మరోసారి కళ్లకు కట్టింది.



## మహిళ దారుణ హత్య..

చున్నీతో నోటిపై బిగించి దారుణ హత్య

4

## ప్రలోభాలకు లొంగిపోవొద్దు

- మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులకు గురి కావద్దు
- న్యాయపరమైన హక్కులను తెలుసుకోవాలి

4



## మనసున్న మహారాజు...
## రైతు భరోసాగా ములుగు ఎస్పీ



- పస్రా ధాన్య కొనుగోలు కేంద్రంలో రైతు కష్టాలు విన్న ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్
- వాహనాల కొరతపై తక్షణ స్పందన రైతులకు పోలీసుల అండ

4




# ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కొనుగోలు లేదు

- "మా పంట కొనండి సారు" అంటూ కన్నీటి వేడుకోలు
- వర్షం పడితే పండిన పంట నీటిపాలు అవుతుందనే భయం
- కొనుగోలు కేంద్రాల వద్ద పేరుకుపోయిన వరి రాశులు
- పండించిన పంట కడుపు నింపుకుంటే అప్పులు ఎలా తీర్చాలి?

## చేతికొచ్చిన ధాన్యంతో దిక్కుతోచని రైతన్న

- అప్పులు తీర్చలేక ఆవేదనలో రైతు కుటుంబాలు
- బ్యాంకు బకాయిలు, ప్రైవేట్ అప్పులతో అల్లాడుతున్న రైతులు

**ఆరుగాలం కష్టపడ్డాడు... ఎండలో చెమటోడ్చాడు... వానలో తడిచాడు... అప్పు తెచ్చి విత్తనం వేశాడు... ఎరువులు కొనుగోలు చేశాడు... కుటుంబాన్ని కష్టాల్లో పెట్టి పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నాడు. కానీ చివరికి చేతికొచ్చిన ధాన్యాన్ని అమ్ముకునే సమయానికి రైతన్నకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. జనగామ జిల్లా వడ్లకొండ గ్రామంలో రైతులు పోలీసుల కాళ్లపై పడుతూ "మా పంట కొనండి సారు" అంటూ వేడుకున్న ఘటన రాష్ట్రవ్యాప్తంగా రైతు జీవితంలోని విషాదాన్ని మరోసారి కళ్లకు కట్టింది.**

**జనగామ, మే 16 (డీడీ9 వార్త బ్యూరో):** పొలంలో పండిన బంగారు ధాన్యం... ఇప్పుడు కొనుగోలు కేంద్రాల వద్ద పేరుకుపోయి రైతు గుండెల్లో భయంగా మారింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేయక పోవడం, కొనుగోళ్లు నెమ్మదిగా సాగడం వల్ల వందలాది మంది రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కోత పూర్తయి రోజులు గడుస్తున్నా ధాన్యం కొనకపోవడంతో రైతులు రాత్రింబవళ్లు తమ పంట కాపలా కాస్తున్నారు. ఒకవైపు ఎండలు మండుతున్నాయి... మరోవైపు ఆకాశంలో మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఎప్పుడు వర్షం పడుతుందోననే భయం రైతులను వెంటాడుతోంది. "ఒక్క భారీ వర్షం పడితే మా పంట మొత్తం నీటిపాలు అవుతుంది. నెలల తరబడి చేసిన కష్టం కళ్లముందే కొట్టుకుపోతుంది" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పండించడం వరకు రైతు బాధ ఒకటైతే... పండిన పంటను అమ్ముకోవడం ఇప్పుడు మరింత పెద్ద సమస్యగా మారిందని రైతులు చెబుతున్నారు. పంట చేతికి రాగానే అప్పులు తీర్చాలని ఆశపడిన రైతు... ఇప్పుడు కొనుగోలు లేక ఆర్థికంగా కుదేలవుతున్నాడు. విత్తనాల కోసం తీసుకున్న అప్పులు, ఎరువుల బకాయిలు, కౌలు డబ్బులు, పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు... అన్నీ రైతు మెడపై భారంగా మారాయి. "పండించిన పంటను ఇంట్లో పెట్టుకుని కడుపు నింపుకుంటే అప్పులు ఎలా తీరతాయి? బ్యాంకు వడ్డీలు ఎలా చెల్లించాలి? ప్రైవేట్ అప్పుదారులకు ఏమని చెప్పాలి?" అంటూ రైతులు వేదన వ్యక్తం చేస్తున్నారు. పంట అమ్మకపోతే చేతిలో డబ్బు రాదని, డబ్బు రాకపోతే కుటుంబం నడవదని ఆవేదన చెందుతున్నారు. రైతు ఆందోళనను చెదరగొట్టేందుకు పోలీసులు గ్రామానికి చేరుకోగా... రైతులు వారి కాళ్లపై పడుతూ వేడుకోవడం అక్కడి పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో చూపించింది. "మా పంట కొనిపించండి సారు... మేమేం తప్పు చేయలేదు" అంటూ రైతులు కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారిని కదిలించింది. దేశానికి అన్నం పెట్టే రైతు... నేడు తనే పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కాళ్లు మొక్కాల్సిన పరిస్థితి రావడం సమాజానికి సిగ్గుచేటని భావిస్తున్నారు ప్రాంత వాసులు రైతు గౌరవంగా బతికే పరిస్థితులు లేకపోతే వ్యవసాయం ఎలా నిలబడుతుందని ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో ఇప్పుడు ప్రతి రైతు ఇంట్లో ఇదే ఆందోళన కనిపిస్తోంది. పంటను ఎక్కడ ఉంచాలి? ఎప్పుడు కొనుగోలు చేస్తారు? వర్షం పడితే ఏం చేయాలి? అప్పులు ఎలా తీర్చాలి? అనే ప్రశ్నలతో రైతు కుటుంబాలు నిద్రలేని రాత్రులు గడుపు తున్నాయి. రైతు భార్యలు, వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలు కూడా ఆందోళనలోనే రోజులు గడుపుతున్నారు. వ్యవసాయం అంటే కేవలం పంట కాదు... అది రైతు జీవితం, కుటుంబ భవిష్యత్తు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారం. అలాంటి రైతు కన్నీళ్లు పెట్టుకుంటే దేశ ఆర్థిక వ్యవస్థ కూడా బలహీనపడుతుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, రైతుల పంటను తక్షణమే కొనుగోలు చేసి వారికి మద్దతు ధర అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రైతు పండించిన ధాన్యం గోదాములకు చేరకముందే వర్షాలకు కొట్టుకుపోతే... అది కేవలం రైతు నష్టం కాదు, సమాజం మొత్తం ఎదుర్కొనే నష్టమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వడ్లకొండలో రైతులు పోలీసుల కాళ్లపై పడిన దృశ్యాలు ఇప్పుడు ఒక్క గ్రామ కథ కాదు... రాష్ట్రవ్యాప్తంగా అన్నదాత ఎదుర్కొంటున్న ఆవేదనకు ప్రతిబింబంగా మారాయి.






# రైతులు అధైర్య పడవద్దు ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

- **వడ్ల కటింగ్ లేకుండా కొనుగోలు చేసే నియోజకవర్గం పెద్దపల్లి.**
- **మక్కల కొనుగోలు వేగవంతం చేయండి.**
- **పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ సందర్శన.**
- **పెద్దపల్లి నియోజకవర్గంలో రైతు రాజ్యం నడుస్తుంది.**
- **ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మే 17:**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వరి ధాన్యం మరియు మక్కలు కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ...వేసవికాలం ఎండ అధికంగా ఉందని దీంతో పాటు హమాలి కొరత కూడా కొంత ఉందని అన్నారు. ఐకెపి, సింగల్ విండోస్ సొసైటీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని ఈ వేసవిలో నాలుగున్నర మెట్రిక్ టన్నుల వరి పండినట్లు సివిల్ సప్లై అధికారులు లెక్కలు చెబుతున్నారని అధిక ఎండా కారణంగా మిల్లులో దిగుమతికి కొంత సమయం పడుతుందని అన్నారు. మే 25వ తేదీ వరకు మూడున్నర లక్షల టన్నుల వరి ధాన్యం కొనాలని ప్రభుత్వం ,జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు కూడా దృష్టి పెట్టి పనిచేయడం జరుగుతుంది అన్నారు. ఈ నియోజకవర్గంలో మొక్క జొన్నలు కూడా 11 సెంటర్లో రైతులను తీసుకోవడం జరుగుతుందని, మొక్కజొన్న రైతులు కూడా అధైర్య పడవద్దని ఒక గింజ లేకుండా జొన్నలు కొనడం జరుగుతుంది అన్నారు. మొక్క జొన్న రైతులు గన్ని సంచులు కొనుక్కుంటే ప్రభుత్వం గన్ని సంచుల ఒక్కొక్కరికి 21 రూపాయిలు ఆ తదుపరి ఇస్తుందని సెంటర్ ఇంచార్జ్ నిర్వహణ ఖాతాలో వేస్తుందని వారు గన్నీ సంచులు కొనుక్కున్న రైతులకు ఇస్తారు అన్నారు. ప్రభుత్వం మొక్కజొన్నలకు రూపాయలు 2400 మద్దతు ధర ఇస్తుంది అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాధాంతాలు రైతులు నమ్మవద్దు అన్నారు. చుట్టుప్రక్కల వరి ధాన్యం కటింగు ఉందని మన నియోజకవర్గంలో లేకపోవడంతో ప్రతిపక్షాలు ఏదోరకంగా ఎన్ని రాజకీయ కుట్రలు చేసిన రైతులు పట్టించుకోకూడదు అన్నారు. 10 సంవత్సరాలు గత ప్రభుత్వంలో రైతులు కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కటింగు తో ఎంత ఇబ్బంది పడ్డారో మీకే తెలుసని, ప్రస్తుతం వరి ధాన్యం కటింగ్ లేకపోవడం వలన ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదు అన్నారు. ప్రస్తుతం 60 శాతం వరకు వరి ధాన్యం అమ్మడం జరిగిందని మరో 40 శాతం 15 రోజులలో పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. అనుకోకుండా వర్షం వస్తే రైతులు మొక్కలు తడవకుండా జాగ్రత్త పడాలని, మొక్కల కొనుగోలు కూడా త్వరలో పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు చేయకుండా నిధులు డ్రా చేస్తే చూస్తూ ఊరుకోం




- **పంచాయతీ పాలకవర్గ సమావేశంలో సర్పంచ్ తీరుపై వార్డు మెంబర్ల మండిపాటు**
- **గ్రామంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది...**
- **సర్పంచ్ తీరుపై మీడియా సమావేశంలో వార్డు మెంబర్లు ఆగ్రహం**

**బోనకల్,మే16,(డీడీ9 వార్త):**
మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సమావేశంలో గత నెలలో గ్రామపంచాయతీకి 7 లక్షల రూపాయలు నిధులు రావడం జరిగిందినీ,ఈ నిధులను గ్రామ అభివృద్ధికి ఖర్చు పెట్టకుండా,ఎటువంటి పనులు చేయకుండా ఇతర బిల్లులను పెట్టి డబ్బులు డ్రా చేయాలని గ్రామ సర్పంచ్ చూస్తున్నారని పంచాయతీకి సంబంధించిన ఆరుగురు వార్డు సభ్యులు ఏకపక్షంగా వ్యతిరేకించడం జరిగిందని గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు తెలిపారు,ఈ సంధర్భంగా వార్డ్ మెంబర్లు మరీదు బరకయ్య,మరీదు రామారావు లు మాట్లాడుతు ప్రభుత్వం అందిస్తున్న నిధులను గ్రామ అభివృద్ధి కోసం ఉపయోగించాలని అన్నారు,అలా కాకుండా ఏవేవో సాకులు చూపించి నిధులు డ్రా చేయాలని చూస్తే గ్రామ వార్డ్ మెంబర్లు గా ఒప్పుకోవడం కుదరదని స్పష్టం చేశారు,గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని,పారిశుద్ధ్య లోపంతో ఎక్కడ చూసినా డ్రైనేజీలు దుర్వాసనతో కంపు కొడుతున్నాయన్నారు,వీటితో పాటు నీళ్లు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, గ్రామంలో ఇప్పటి వరకు ఎక్కడ బ్లీచింగ్ కానీ దోమల ముందు కానీ కనీసం చల్లిన దాఖలాలు లేవన్నారు, మల్టీపర్పస్ వర్కర్లు లేరనే సాకు చూపి ఎక్కడ పనులు అక్కడ వదిలేస్తున్నారాన్నారు,అభివృద్ధి పనులు చేయకుండా,నిధులు డ్రా చేయాలనీ సర్పంచ్ జరిపే ప్రయత్నం మానుకోవాలని వార్డ్ మెంబర్లు హితవు పలికారు,పంచాయతీకి నిధులు ఉన్న అభివృద్ధి పనులలో జాప్యం ఎందుకు చేస్తున్నారో చెప్పాలంటూ గ్రామ సర్పంచ్ ను వార్డు మెంబర్లు బహిరంగ నిలదీసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో వార్డ్ మెంబర్లు మరీదు బరకయ్య,మరీదు రామారావు,మరీదు చుక్కమ్మ,బండి విజయ,మొండితోక చిన్న రోశయ్య పాల్గొన్నారు.ఇదే విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావును వివరణ కోరేందుకు చరవాణి ద్వారా ప్రయత్నించగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం....

# కష్టానికి దక్కిన గౌరవం

- **బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణి.**



**డిడి9వార్త / రామగుండం మే 17:**
తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణి నియామకం కావడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి క్రమంగా ఎదుగుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన ఆమెకు ఈ పదవి రావడం కష్టానికి దక్కిన గౌరవంగా నాయకులు అభివర్ణిస్తున్నారు.సంధ్యారాణి 2006 నుంచి 2008 వరకు ఎంపీటీసీగా, 2008 నుంచి 2014 వరకు రామగుండం ఎంపీపీగా సేవలందించారు. అనంతరం 2014 నుంచి 2019 వరకు, అలాగే 2019 నుంచి 2023 వరకు వరుసగా రెండు సార్లు జడ్పీటీసీగా ప్రజా సేవలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన సంధ్యారాణి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ బీసీ వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని పలువురు నాయకులు కొనియాడుతున్నారు. ఆమె నియామకం బీసీ మహిళలకు మరింత ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.రామగుండం ప్రాంతంలో మహిళల సమస్యల కోసం నిరంతరం పోరాడే పోరాట వనితగా కందుల సంధ్యారాణి ప్రత్యేక గుర్తింపు పొందారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచి సేవలు అందించిన ఆమెను స్థానికులు “కరోనా కాలపు ఝాన్సీ రాణి లక్ష్మీబాయి ”గా అభివర్ణిస్తున్నారు.పార్టీ పట్ల నిబద్ధత, కష్టపడే తత్వం, ప్రజల పట్ల మమకారం, సేవా దృక్పథమే ఆమెను ఈ స్థాయికి తీసుకువచ్చాయని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ బీసీ వర్గాల అభ్యున్నతికి పనిచేస్తానని కందుల సంధ్యారాణి తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# వడ్లకొండ ఘటనపై ప్రభుత్వంపై మండిపడ్డ డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ మే 16(డిడి 9 వార్త ) బ్యూరో**
జనగామ జిల్లా వడ్లకొండ గ్రామంలో ధాన్యం కొనుగోలు సమస్యలతో రైతులు పోలీసుల కాళ్లపై పడి వేడుకున్న ఘటనపై జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతు తనే పండించిన పంటను కొనుగోలు చేయమని వేడుకోవాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి పోలీసులతో అణచివేయడం ప్రభుత్వ వైఫల్యమని మండిపడ్డారు.

రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో బస్తాల కొరత, ధాన్యం లిఫ్టింగ్ ఆలస్యం, కూలీల సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతుల ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

లేనిపక్షంలో రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతుందని ఎమ్మెల్యే హెచ్చరించారు





## మంగపేట మండలం కత్తిగూడెం శివగంగ ఎత్తిపోతల పథకాన్ని మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించాలి

- **ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ములుగు,మే 16 డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలం కత్తిగూడెం గ్రామ శివారులో గోదావరి ఒడ్డున నిర్మించబడిన శివగంగ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించాలని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.

శనివారం ఆయన రైతులతో కలిసి శివగంగ ఎత్తిపోతల పథకం కింద నిర్మించిన ఇంటెక్ వెల్ మరియు నిరుపయోగంగా ఉన్న సబ్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం నిరుపయోగంగా మారడం బాధాకరమన్నారు.

గోదావరిలో పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగించి, నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా ఈ పథకం పరిధిలోని 1500 ఎకరాల సాగుభూమికి నీరు అందేలా చూడాలని మంత్రి సీతక్క గారిని కోరారు.

రైతు ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా చిన్న సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించి రైతుల సమస్యలను పరిష్కరించాలని లక్ష్మణ్ బాబు కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల విజ్ఞప్తి మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఎన్నికల కారణంగా పనులు నిలిచిపోయాయని తెలిపారు.

అందువల్ల వెంటనే శివగంగ ఎత్తిపోతల పథకంలోని ఇంటెక్ వెల్‌ను మరమ్మతు చేసి, నిరుపయోగంగా ఉన్న సబ్ స్టేషన్‌ను పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక రైతులతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణయ్య, తుమ్మ మల్లారెడ్డి, ఎడ్లపల్లి నరసింహారావు, ఎండి వలీ బాబా, కూనూరి అశోక్, కాకులమర్రి ప్రదీప్ రావు, బాడిషా నాగరమేష్, చిట్టి మల్ల సమ్మయ్య, కొమరం రామ్మూర్తి, సిద్ధంశెట్టి లక్ష్మణరావు, తుక్కాని శ్రీనివాస్, యలవర్తి శ్రీనివాసరావు, కర్రి శ్రీను, సుదర్శన్, సంతోష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## కాళ్లు మొక్కుతాం.. మా పంట కొనండి సారు"

**జనగామ మే 16(డిడి 9 వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా కేంద్రంలోని వడ్లకొండ గ్రామం లో రైతుల ఆవేదన వ్యక్తమైంది. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలేదని ఆందోళనకు దిగిన రైతులను చెదరగొట్టేందుకు వచ్చిన పోలీసుల కాళ్లపై పడుతూ.. "మా పంట కొనండి సారు.. మమ్మల్ని అడ్డుకోవద్దు" అంటూ రైతులు వేడుకున్నారు.

పంట కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని స్థానికులు పేర్కొన్నారు.

# కేసీఆర్ పాలనలో రాజులుగా రైతులు

- **కాంగ్రెస్ పాలనలో రైతుల బతుకులు ఆగమాగం.**
- **వరి ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి.**
- **రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.**



**డిడి9వార్త / పెద్దపల్లి మే 17:**

పదేళ్ల కేసీఆర్ పాలన యావత్ తెలంగాణ రైతాంగం రాజులుగా దర్జాగా బతికారని... రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో రైతుల జీవితాలను అగమాగం అయ్యాయని రైతుల కంట కన్నీరు పెట్టిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని రామగుండం మాజీ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం టి టి ఎస్,అంతర్గాం మరియు పెద్దంపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...కాంగ్రెస్ పాలనలో దోచుకో.. దాచుకో అనే నినాదం తప్ప, రైతులను ఆదు కునే ధ్యాసలేదని విమర్శించారు. కొనగొలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం చేసిన జాప్యం ఇప్పుడు, రైతుల పాలిటశాపంగా మారిందని మండి పడ్డారు. తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రైతుల అంత సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్ళల్లో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు బీ ఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారని సకాలంలో ఎరువులు పంపిణీ రైతుబంధు ధాన్యం కొనుగోలు చేసి నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమా చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. 20 రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రం లో నిల్వ ఉండటంతో ఇటీవల అకాల వర్షాలు కురిసి ధాన్యం తడిసి రైతులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. దాన్యం బస్తాల్లో కీలోల్లో కోతలు విధించడంతో రైతుకు అర్ధికంగా నష్టం జరుగుతుందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం వెంటనే వరి దాన్యం కోనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్. ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపు అయులయ్య యాదవ్. పెద్దపేట సర్పంచ్ ఆముల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరివేద స్రవంతి శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి మండల ఇంచార్జ్ కోలా సంతోష్, మాజీ ప్రజా ప్రతినిధులు కొలిపక శరణ్య మధుకర్ రెడ్డి, బండారి ప్రవీణ్, ధరణి రాజేష్, తుంగపిండి సతీష్, బండి మహేష్ గౌడ్,రామగుండం పట్టణ ఇన్చార్జి బోడ్డుపల్లి శ్రీనివాస్ నాయకులు ఎలుక కొమురయ్య,కాంపల్లి సంతోష్, విష్ణు, సుబ్రహ్మణ్యం, కాంపల్లి రాజేష్ అవునూరి ప్రశాంత్, గోర్క సంతోష్ సీనియర్ నాయకులు దొమ్మేటి వాసు, ఈదునూరి శ్రీకాంత్ పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మనసున్న మహారాజు...రైతు భరోసాగా ములుగు ఎస్పీ

- **పస్రా ధాన్య కొనుగోలు కేంద్రంలో రైతు కష్టాలు విన్న ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్**
- **వాహనాల కొరతపై తక్షణ స్పందన... రైతులకు పోలీసుల అండ**

**గోవిందరావుపేట, మే 16 (డీడీ 9వార్త)**

రైతు చెమటకు గౌరవం దక్కేలా, పండించిన ప్రతి గింజ సురక్షితంగా గమ్యానికి చేరేలా ములుగు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తారని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ స్పష్టం చేశారు. శనివారం పస్రలోని ధాన్య కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించిన ఎస్పీ, రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ధాన్యం రవాణాలో వాహనాల కొరతతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు వివరించగా, వెంటనే స్పందించిన ఎస్పీ సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లారీ అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడి అవసరమైనన్ని వాహనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.

"రైతు కష్టం వృథా కాకూడదు... వర్షం కారణంగా ఒక్క గింజ కూడా నష్టపోకుండా చూడటం అధికారుల బాధ్యత. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు... పోలీస్ శాఖ అండగా ఉంటుంది" అని ఎస్పీ భరోసా ఇచ్చారు.

ధాన్యం, మొక్కజొన్న రవాణా పూర్తయ్యే వరకు కొనుగోలు కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా కొనసాగుతాయని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక పర్యవేక్షణ చేపడతారని తెలిపారు. రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకొని వెంటనే స్పందించిన ఎస్పీ తీరుపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శంకర్, పస్ర సీఐ దయాకర్, ఎస్సై తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వలాభం కోసం తప్పుడు సమాచారం.. ఇసుక సొసైటీ సభ్యుల ఆగ్రహం

**మంగపేట, మే16డీడీ 9 వార్త**



వాడగూడెం, రమణక్కపేట, అఖినేపల్లి మల్లారం గ్రామాల్లో గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఇసుక సొసైటీలను రద్దు చేయాలని కొందరు స్వార్థపరులు ప్రయత్నించడం సరికాదని ఇసుక సొసైటీ సభ్యులు మండిపడ్డారు.

శనివారం మంగపేట మండలం పరిధిలోని వాడగూడెం గ్రామంలో శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ సొసైటీ సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి మడి సాయి కిరణ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో అత్యంత వెనుకబడిన గిరిజనులకు మరియు గ్రామీణ స్థానికులకు ఉపాధి కల్పించేందుకు ఇసుక క్వారీల నిర్వహణ బాధ్యతలను గిరిజన సొసైటీలకు అప్పగించి ఈ సొసైటీలను ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. అయితే, కొందరు కావాలనే మూడు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇసుక సొసైటీలను రద్దు చేయించేందుకు అధికారులకు తప్పుడు సమాచారం అందజేస్తూ, వారిని తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను మానుకుని గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మడి శోభన్, మోడెమ్ వెంకటేశ్వర్లు, మడి ఎర్రయ్య, మడి సత్యం, చింత ముత్తయ్య, పోలేబోయిన శ్రీనివాస్, మడి మోహనరావు, మడి సాయికుమార్, మడి సంజయ్ కుమార్, వాసం పవన్, మొగిలిపల్లి రాంబాబు, మోడెమ్ లక్ష్మణ్, చింత జీవన్, మడి వేణుగోపాల్, కుంజా లక్ష్మీనారాయణ, జారా నర్సింహారావు, మడి అజయ్ కుమార్, పోలేబోయిన రవరాజు, బడి నర్సయ్య, పూనెం బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు NFDB పోర్టల్ లో నమోదు చేసుకోవాలి

- **రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్.**

**డిడి9వార్త / పెద్దపల్లి మే 17:**

మత్స్యకారుల సంక్షేమం మరియు వారి హక్కుల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను పొందాలంటే ప్రతి మత్స్యకారుడు తప్పనిసరిగా NFDB పోర్టల్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పెద్దపెల్లి జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శి, రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ ఒక ప్రకటనలో సూచించారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఈ నెల 23వ తేదీ చివరి గడువు అని, మత్స్యకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ కోరారు.

**రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలు.**

ప్రభుత్వ గుర్తింపు: రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అధికారిక ప్రభుత్వ గుర్తింపు కార్డు లభిస్తుంది. నేరుగా సబ్సిడీలు: సబ్సిడీలపై వలలు, టూ వీలర్ వెహికల్స్, మొబైల్ ఫిష్ ఔట్లెట్స్, ఇన్సులేటెడ్ వెహికల్ మరియు ఇతర పరికరాలను పొందే అవకాశం ఉంటుంది. భీమ సౌకర్యం: ప్రమాద బీమా సౌకర్యం కల్పించబడుతుంది. ఇది మత్స్యకారు కుటుంబాలకు భరోసానిస్తుంది. ఆర్థిక సహాయం: బ్యాంకు లోన్లు మరియు కిసాన్ క్రెడిట్ కార్డులు సులభంగా మంజూరు అవుతాయి. భవిష్యత్తు పథకాలు: రాబోయే



కాలంలో ప్రభుత్వ అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలకు ఈ రిజిస్ట్రేషన్ ప్రాధాన్యత అవుతుంది.నమోదు చేసుకోకపోతే కలిగి నష్టాలు: ప్రభుత్వం అందించే రాయితీలు మరియు సబ్సిడీలు కోల్పోయే ప్రమాదం ఉంది. అధికారిక రికార్డుల్లో మత్స్యకారుడిగా గుర్తింపు ఉండదు. ప్రమాదవశాత్తు ఏదైనా జరుగుతే భీమ సాయం అందడం కష్టమవుతుంది. మత్స్యకారుల ఖచ్చితమైన సంఖ్య ప్రభుత్వానికి తెలియకపోవడం వల్ల హక్కుల సాధనలో వెనుకపడే అవకాశం ఉంది. దరఖాస్తు విధానం: ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకొని మత్స్యకారులు తమ ఆధార్ కార్డు మరియు మత్స్యశాఖ గుర్తింపు కార్డు, బ్యాంక్ పాస్ బుక్ తో వెంటనే మీ సమీపంలోని మీసేవ కేంద్రానికి వెళ్లి నమోదు చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శి, రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ కోరారు. మన హక్కులను కాపాడుకుందాం.. మన వృత్తిని గౌరవించుకుందాం అని ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# బహుజనులు తమ సత్తా చాటాలి

**జనగామ మే 16(డిడి 9 వార్త ) బ్యూరో**



బహుజనుల ఐక్యతతోనే బీసీ రాజ్యం సాధ్యం బడుగు, బలహీన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, అగ్రవర్ణ పేదలు ఐక్యంగా ఉద్యమిస్తే రెండేళ్లలో బీసీ రాజ్యం సాధ్యం అవుతుందని బీసీ రాజ్యాధికార వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఐతవోని రాఘవేందర్ గౌడ్ (రాఘవన్న) పేర్కొన్నారు.

శనివారం స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామంలో బీసీ రాజ్యాధికార వేదిక చేపట్టిన పాదయాత్ర అట్టహాసంగా కొనసాగింది. పాదయాత్రలో పాల్గొన్న రాఘవన్నకు వివిధ పార్టీల నాయకులు, యువత, గ్రామ ప్రజలు తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో కౌన్సిలర్ పొన్నం రాజేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాఘవన్న మాట్లాడుతూ.. ప్రజల బతుకులు మారాలన్నా, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం రావాలన్నా, ప్రభుత్వ విద్యా, వైద్య రంగాలు మెరుగుపడాలన్నా బీసీ రాజ్యం అవసరమని అన్నారు.దశాబ్దాలుగా బహుజన సమస్యలపై పోరాడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జనాభాలో 95 శాతం ఉన్న బహుజనులు ఇంకా ఎందుకు అడుక్కోవాల్సి వస్తోందని ప్రశ్నించారు. రిజర్వేషన్లు, బీసీ నిధులు, సబ్ ప్లాన్ కోసం పోరాడాల్సిన పరిస్థితి ఉందని, అయితే బీసీ రాజ్యాధికారం సాధించుకోవడం మాత్రం ప్రజల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. అందరూ ఐక్యంగా ముందుకు వస్తే రెండేళ్లలో బీసీ రాజ్యం సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా చేపట్టిన ఈ పాదయాత్రకు గ్రామాల వారీగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, కౌన్సిలర్ పొన్నం రాజేష్, సీనియర్ నాయకులు చేపూరి ప్రభాకర్, పాదయాత్ర బృంద సభ్యులు డాక్టర్ విద్యారాణి, లలిత శివ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగిపోవొద్దు

- **మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులకు గురి కావద్దు**
- **న్యాయపరమైన హక్కులను తెలుసుకోవాలి**
- **అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిఅఖిల.**

**భూపాలపల్లి మే 16 ( డిడి 9 వార్త )**



డబ్బులు, ఉద్యోగాల ఆశ చూపించి మహిళలను, చిన్నపిల్లలను లొంగదీసుకుంటారని ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా బాధితులు, లైంగిక దోపిడీ అనే అంశం పై శనివారం సమావేశం నిర్వహించారు. పట్టణంలోని సఖి సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో జడ్జి అతిథిగా హాజరయ్యి ప్రసంగించారు. జిల్లాలో వెనకబాటుతనం ఉందని, దాన్ని ఆసరాగా చేసుకొని నేరస్థులు మోసాలు చేస్తారని అన్నారు. ప్రజల్లో విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నేరాలు జరగకుండా కట్టడి చేయవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పి. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సి.డి.పి.ఓ. రాధిక, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రీ, లీగల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ అసిస్టెంట్ జి. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.




# చెల్పూర్‌లో మెగా రక్తదాన శిబిరం

- **57 యూనిట్ల రక్తం సేకరణ**
- **యువత ఉత్సాహభరిత భాగస్వామ్యం.**

**భూపాలపల్లి మే 16 ( డిడి 9 వార్త )**

చెల్పూర్ బస్టాండ్ కాంప్లెక్స్‌లో 'హెల్ప్ టు నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నాడు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కేటీపీపీ జెన్కో కానిస్టేబుల్స్ నిర్వహిస్తున్న ఈ సేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన శిబిరంలో మొత్తం 57 యూనిట్ల రక్తం సేకరించారు.

ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిబిరం సాగింది. జెన్కో కానిస్టేబుల్స్, ఉద్యోగులు, స్థానిక యువతతో పాటు సంస్థ ద్వారా లబ్ధి పొందిన పేద కుటుంబాల సభ్యులు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవాభావాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జెన్కో విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఊర్మిళ, ఫ్యాక్టరీ మేనేజర్ రఘుపతి రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే రక్తదానం మహాదానమని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

# మహిళ దారుణ హత్య.. చున్నీతో నోటిపై బిగించి దారుణ హత్య

- **మధిర మండలంలో కలకలం రేపిన వివాహిత మహిళ హత్య**

**మధిర,మే16,(డీడీ9 వార్త):**





అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన ఘటన మధిర మండలంలో శనివారం కలకలం రేపింది. మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామ సమీపంలోని ప్రైవేటు వెంచర్‌లో మృతురాలు కేకలు వేయకుండా చున్నీతో నోటిపై కట్టి హత్య చేసినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. మృతురాలు ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం మేడూరు గ్రామానికి చెందిన గోపిశెట్టి కల్పన(28)గా గుర్తించారు. కల్పన అదే గ్రామానికి చెందిన యువకుడిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంది. గత నాలుగు సంవత్సరాల క్రితం వారికి ప్రేమ వివాహం జరగగా రెండు సంవత్సరాల బాబు ఉన్నాడు. గత కొద్ది నెలలుగా వీరి మధ్య విభేదాలు తలెత్తడంతో కల్పన అదే గ్రామంలో వాళ్ళ నానమ్మ ఇంటి వద్ద ఉంటుంది.కల్పన మహేంద్ర హోం ఫైనాన్స్ ప్రైవేట్ కంపెనీలో క్యాషియర్‌గా పని చేస్తున్నది. కిష్టాపురం సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కల్పన మధిరగల మహేంద్ర హోమ్ ఫైనాన్స్‌లో క్యాషియర్‌గా పనిచేయడంతో రోజు లాగానే శుక్రవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో మేడూరు నుంచి డ్యూటీకి వెళ్తున్నట్లు ఇంట్లో నుంచి బయలుదేరిన కల్పన ఆఫీస్‌కి రాకపోవడంతో ఆఫీస్ నుంచి వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు తెలిసిన బంధువుల ఇంటికి ఏమైనా వెళ్ళిందేమో అని ఫోన్ చేశారు. కానీ ఎవరు తమ వద్దకు రాలేదని తెలియజేసినట్లు తెలిపారు. అయితే కల్పన తండ్రికి సుమారు ఉదయం 11 గంటల సమయంలో ఒక వ్యక్తి ఫోన్ కాల్ చేసి మీ అమ్మాయిని నేను వివాహం చేసుకుంటున్నాను ఆమెను తీసుకొని వెళుతున్నట్లు చెప్పాడని మేడూరు గ్రామస్తులు అనుకుంటున్నారు. కల్పన తండ్రి శుక్రవారం మధ్యాహ్నం గంపలగూడెం పోలీస్ స్టేషన్ లో తమ కూతురు మిస్ అయిందని తనకు వచ్చిన ఫోన్ కాల్ పోలీసులకు వివరించి మిస్సింగ్ కేసు నమోదు చేయించినట్లు సమాచారం.

గంపలగూడెం పోలీస్ సిబ్బంది కల్పన ఫోన్ సిగ్నల్ ఆధారంగా కృష్ణాపురం సమీపంలో లొకేషన్ ద్వారా శుక్రవారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో కనుగొనడం జరిగింది. మధిర రూరల్ పోలీసులకు సమాచారం అందించగా హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించి పంచనామా జరిపి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ ద్వారా తరలించినట్లు సమాచారం. కల్పన కేకలు వేయకుండా తన చున్నీతో నోటిపై బిగించి హత్య చేసి ఉంటారని , మృతదేహం పై గాయాలతో రక్తపు మడుగులో ఉంది. కల్పన హత్యకు భర్త కారణమా? ప్రేమికుడా ? ఇంకా ఎవరైనా ఉంటారా ?అనే కోణంలో మధిర రూరల్ సిఐ డి.మధు రూరల్ ఎస్సై బి.లక్ష్మీ భార్గవి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.



## విద్యా వారోత్సవాల్లో ఆర్ట్ క్రాఫ్ట్, సాంస్కృతిక దినోత్సవం ఘనంగా నిర్వహణ

**వాజేడు, మే 16 (డీడీ9 వార్త):•**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో ఆర్ట్ క్రాఫ్ట్ మరియు సాంస్కృతిక దినోత్సవం సందర్భంగా శనివారం వాజేడు మండల పరిషత్ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో శ్రీకాంత్, ఎంఈఓ తేజవత్ వెంకటేశ్వరరావు కార్యక్రమాలను ప్రారంభించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మహేశ్వరి అనే విద్యార్థిని ప్రతిభను గుర్తిస్తూ ఎంపీడీవో శ్రీకాంత్, ఎంఈఓ తేజవత్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా నోటుబుక్ మరియు పెన్నును బహుమతిగా అందజేశారు. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని అధికారులు ఆకాంక్షించారు.



## పస్రా,చెక్‌పోస్టుపై ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఆకస్మిక తనిఖీలు

- **అలసత్వానికి తావులేదు... అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలే: ఎస్పీ**

**గోవిందరావుపేట,మే 16(డిడి9 వార్త)**

ములుగు జిల్లా వ్యాప్తంగా పశువుల అక్రమ రవాణాపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతోందని, నిబంధనలకు విరుద్ధంగా పశువుల తరలింపుకు పాల్పడే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ స్పష్టం చేశారు.శనివారం పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ, అక్కడి భద్రతా ఏర్పాట్లు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, వాహనాల తనిఖీ విధానం, రికార్డుల నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. పశువుల రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలు, ధృవపత్రాలను తప్పనిసరిగా పరిశీలిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

"జిల్లాలో అక్రమ పశువుల రవాణాకు తావులేదు... చెక్‌పోస్టుల్లో షిఫ్ట్‌ల వారీగా అప్రమత్తంగా విధులు నిర్వహించాలి. అలసత్వం ప్రదర్శించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవు" అని ఎస్పీ హెచ్చరించారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. చెక్‌పోస్టుల్లో పనిచేస్తున్న సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజల సహకారంతో జిల్లాలో అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని ఎస్పీ తెలిపారు.

ఈ తనిఖీలలో డీఎస్పీ రవీందర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శంకర్, పస్ర సీఐ దయాకర్, ఎస్‌హెచ్‌వో తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మౌనం వీడాలి..

- **ఆదివాసి యువత మేలుకో-న్యాయ కళాశాల ఏర్పాటుకు ఉద్యమించాలి...**
- **తెలంగాణలో నిరుద్యోగులుగా మిగులుతున్న ఆదివాసి యువత...**
- **భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే తెల్లం కృషి చేయాలి...జి.ఎస్.పి ములుగు జిల్లా అధ్యక్షులు పూ ణెం ప్రతాప్.**



**మే16 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఆదివాసి చట్టాలు ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తిగా అమలు కావాలంటే భద్రాచలం కేంద్రంగా నాయకళాశాల ఏర్పాటు కోసం ఆదివాసి యువత మేలుకోవాలని, గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అన్నారు.శనివారం వెంకటాపురం మండల శాంతినగర్ గ్రామంలో జరిగిన జీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆదివాసి యువతీ,యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని,ఈ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదివాసులపై ఎలాంటి శ్రద్ధ లేదని వారిని కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారు,తప్ప వారి విద్య రంగం అభివృద్ధికి ఎలాంటి దోహదపడట్లేదని ఆయన ఎద్దేవా చేశారు.

భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని న్యాయపోరాటాలు చేస్తుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.న్యాయ కళాశాల ఏర్పాటు కోసం ఏండ్ల తరబడి గొండ్వానా సంక్షేమ పరిషత్ పోరాడుతుంటే,భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం ఎందుకు మౌనం పాటిస్తున్నారని,అసెంబ్లీలో ఎందుకు ప్రస్తావించడం ఆయన ఆవేదన వ్యక్తం.ఆదివాసీల భూ సమస్యల కోసం నిరంతర ఉద్యమాలు చేస్తున్నప్పటికీ,రాజకీయ పార్టీలు మాత్రం ఆదివాసి చుట్టాలను బొంద పెడుతూన్నారని, ఏజెన్సీ ప్రాంతంలో రాజకీయ పార్టీలను భూస్థాపితం చేసే రోజు వస్తుందని హెచ్చరించారు. న్యాయ కళాశాల ఏర్పాటు కోసం ఆదివాసి ఎమ్మెల్యేలంతా కలిసిగట్టుగా అసెంబ్లీలో తీర్మానం చేసి ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం ,ఆదివాసి యువత విద్యారంగంలో ముందుకు రావాలంటే భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయకాశాల ఏర్పాటు చేయాలనీ రాష్ట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పద్దాం సుధాకర్,కారం రాజబాబు ,యువత ప్రభాకర్,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# మే 20న మెడికల్ షాపులు బంద్

**మంగపేట మే 16డీడీ 9 వార్త**

మంగపేట మండల మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించనున్న మెడికల్ షాపుల బంద్‌కు సంబంధించి మండల తహసీల్దార్ రవీందర్ మరియు మంగపేట సెకండ్ ఎస్సై శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు.

ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలను వ్యతిరేకిస్తూ, అలాగే దేశవ్యాప్తంగా మెడికల్ రంగంలో నెలకొన్న పలు సమస్యలపై నిరసనగా ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ (AIOCD) ఈ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్ నేపథ్యంలో దేశవ్యాప్తంగా సుమారు 12.40 లక్షలకు పైగా మెడికల్ షాపులు మూతపడనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంగపేట మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కార్యదర్శి సామల సాంబశివరావు, కోశాధికారి శ్రీనివాసరెడ్డి మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





# నీళ్లు ఇవ్వలేని వాళ్లు ఇప్పుడు వాక్‌లు చేస్తున్నారా?

- **రాజకీయ డ్రామాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరు**
- **పదేళ్ళు అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలు గుర్తుకు రాలేదా?**
- **బీఆర్ఎస్,కాంగ్రెస్‌లపై శేఖర్ ముదిరాజ్ ఘాటు విమర్శలు**

**రాజేంద్రనగర్ మే 16 డిడి 9 వార్త**

బండ్లగూడ జాగీర్‌లో త్రాగునీటి సమస్యపై బీఆర్ఎస్ నిర్వహించిన "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమం రాజకీయ డ్రామాకే పరిమితమైందని రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు, కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఒక్క చుక్క శాశ్వత తాగునీరు అందించలేని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రోడ్లపైకి వచ్చి నాటకాలు ఆడటం ప్రజలను మభ్యపెట్టడమేనని ఆయన విమర్శించారు."మిషన్ భగీరథ పేరుతో వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పుకున్న బీఆర్ఎస్ నాయకులు' ఇప్పుడు అదే నీటి కోసం వాక్‌లు చేయడం ప్రజలను వెర్రివాళ్లుగా భావించినట్టే" అని శేఖర్ ముదిరాజ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల దాహం కనిపించలేదా.? అని ప్రశ్నించారు.గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలు నీటి కోసం బిందెలతో తిరిగారని,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా పరిస్థితి మారలేదని ఆయన ఆరోపించారు.420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రెండు సంవత్సరాలుగా ప్రజలకు మోసమే అందిస్తోంది" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు.త్రాగునీరు, విద్యుత్,రైతుల సమస్యలు, నిరుద్యోగం,మహిళల భద్రత వంటి కీలక అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని శేఖర్ ముదిరాజ్ అన్నారు. "బీఆర్ఎస్ దోచుకుంది, కాంగ్రెస్ మభ్యపెడుతోంది, కానీ బాధ మాత్రం ప్రజలదే" అంటూ రెండు పార్టీలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కాకుండా, రాజకీయ లాభాల కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకరిపై ఒకరు నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. ప్రజలకు శాశ్వత పరిష్కారాలు అందించాలనే లక్ష్యంతో మాత్రమే భారతీయ జనతా పార్టీ పనిచేస్తోందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంటే,తెలంగాణలో మాత్రం పాలకులు ప్రజలను మాటలతో మోసం చేస్తున్నారని శేఖర్ ముదిరాజ్ మండిపడ్డారు.రాబోయే రోజుల్లో ప్రజలే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని, రాష్ట్రానికి ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు.

# పొట్టకూటి కోసం వెళ్ళి అనంత లోకాలకు

- ట్రాక్టర్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృత్యువాత
- తెలంగాణ ఆంధ్ర సరిహద్దు చెక్పోస్ట్ వద్ద జరిగిన ప్రమాదం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై పొదిలి వెంకన్న



**బోనకల్,మే16,(డీడీ9 వార్త):** తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ట్రాక్టర్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృత్యువాత పడ్డ సంఘటన శనివారం రాత్రి 7:30 చోటుచేసుకుంది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన మిరపకాయల కోనుగోలు చేసే లింగం నరసింహారావు, వయస్సు (30)అనే వ్యక్తి తన రోజువారి పనులు ముగించుకోని వత్సవాయి వైపు నుండి తన స్వగ్రామం జగన్నాధపురం తిరిగి వెళుతున్న క్రమంలో తెలంగాణ ఆంధ్ర సరిహద్దు లో చెక్ పోస్ట్ దగ్గరలో స్నేహ మొక్కజొన్న మిల్లు వద్ద బోనకల్ గ్రామానికి చెందిన బండి నాగేశ్వరరావుకు చెందిన స్వరాజ్ ట్రాక్టర్ ఆటోను తప్పించబోయి ఎదురుగా ద్విచక్రవాహనంపై వస్తున్న నరసింహారావును బలంగా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న నరసింహారావు తలకు బలమైన గాయం అవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న బోనకల్ ఎస్ఐ పొదిలి వెంకన్న పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,మృతుడికి భార్య,ఒక కుమారుడు ఉన్నట్లు తెలిసింది.

# డెంగ్యూపై బుద్వేల్ పుర విధుల్లో ర్యాలీ

- ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- దోమల నివారణ చర్యలు కట్టుదిట్టం చేయాలని జోనల్ కమిషనర్ అధికారులకు ఆదేశం
- ఎంటోమోలజీ సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశం




**రాజేంద్రనగర్ మే 16 డిడి 9 వార్త** అంతర్జాతీయ డెంగ్యూ అవగాహన కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని బుద్వేల్ గ్రామ పురవీధుల్లో శనివారం డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ర్యాలీలో అధికారులు,ఎంటోమోలోజీ విభాగం సిబ్బంది,ఈఎఫ్ఏలు పాల్గొని డెంగ్యూ వ్యాధి వ్యాప్తికి కారణమయ్యే పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కూలర్లు,టైర్లు,డబ్బాలు, కొబ్బరి బొండాలు వంటి వాటిలో దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పూర్తి చేతుల దుస్తులు ధరించడం, దోమతెరలు వినియోగించడం వంటి వ్యక్తిగత రక్షణ చర్యలు పాటించాలని ప్రజలకు తెలియజేశారు.ర్యాలీ అనంతరం జోనల్ కార్యాలయంలో ఎంటోమోలోజీ అధికారుల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ..డెంగ్యూ నియంత్రణలో ఫీల్డ్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ప్రతి కాలనీలో లార్వా సర్వేలు,ఫీవర్ సర్వేలు నిరంతరం నిర్వహించాలని,ఎక్కడైనా దోమల పెరుగుదల కనిపిస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సహకారంతోనే డెంగ్యూ నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో సీనియర్ ఎంటోమోలోజిస్ట్ గంగప్ప,అసిస్టెంట్ ఎంటోమోలోజిస్ట్ ఉదయ్ కిరణ్,రాజేంద్రనగర్ జోన్‌కు చెందిన అన్ని ఎంటోమోలోజీ ఈఎఫ్ఏలు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా నర్సాబాయి కుంట అభివృద్ధి

- జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి




**రాజేంద్రనగర్ మే 16 డిడి 9 వార్త** రాజేంద్రనగర్ పరిధిలోని మార్కండేయ నగర్ - బాబుల్ రెడ్డి నగర్ బస్తీల మధ్య ఉన్న నర్సాబాయి కుంటను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామని జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మార్కండేయ నగర్ బస్తీకి చెందిన సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షుడు పి .సూర్యనారాయణ ఆధ్వర్యంలో స్థానికులు జోనల్ కమిషనర్‌ను కలిసి నర్సాబాయి కుంట వద్ద వీరాంజనేయ స్వామి దేవాలయం వెనుక భాగంలో రిటర్నింగ్ వాల్ నిర్మించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ..ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, నర్సాబాయి కుంట అభివృద్ధిపై ప్రత్యేకంగా చర్చించి,రిటర్నింగ్ వాల్ నిర్మాణంతో పాటు పార్కు అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఒకటి రెండు రోజుల్లో తానే స్వయంగా వివిధ విభాగాల అధికారులతో కలిసి నర్సాబాయి కుంట ప్రాంతాన్ని పరిశీలించి,అభివృద్ధి పనులకు సంబంధించి కార్యాచరణ రూపొందిస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే విధంగా కుంట పరిసరాలను అభివృద్ధి చేసి, భద్రతా చర్యలు కూడా చేపడతామని పేర్కొన్నారు.సత్యసాయి పొదుపు సంఘం సలహాదారులు ఏరువ సత్యనారాయణ,గద్దె యాదగిరి,ప్రధాన కార్యదర్శి కోట శ్యాంకుమార్, ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు,సంయుక్త కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్,కోశాధికారి కోట పవన్ కుమార్, పాలకవర్గ సభ్యులు గంజి నరేష్,భూసం బానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# గాన్స్మియా గూడలో భక్తిశ్రద్ధల మధ్య శనీశ్వర జయంతి వేడుకలు

- శని త్రయోదశి అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు
- పూజలో పాల్గొని శని దేవునికి తైలాభిషేకం చేసిన
- తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్ మే 16 డిడి 9 వార్త** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని గాన్స్మియా గూడలో ఉన్న శ్రీ శనీశ్వర భగవాన్ దేవాలయంలో శని త్రయోదశి అమావాస్య, శనీశ్వర జయంతి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య వేదపండితులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు,తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య ఆహ్వానితులుగా హాజరై స్థానిక నాయకులు,దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శని దేవునికి తైలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శనీశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలపై ఉన్న శని ప్రభావాలు తొలగిపోయి అందరూ సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. సమాజంలో శాంతి, ఆయురారోగ్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు,దర్శన ఏర్పాట్లు, క్యూలైన్లు తదితర సౌకర్యాలను సమకూర్చిన దేవాలయ కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం,డివిజన్‌కు చెందిన పలువురు ముఖ్య నాయకులు,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# కూకట్‌పల్లిలో బండి రమేష్ పాదయాత్ర



**కూకట్ పల్లి, మే 16,(డిడి9 వార్త ):** కూకట్‌పల్లి నియోజకవర్గం బాలా నగర్ డివిజన్ పరిధిలోని దిల్‌కుష్ నగర్‌లో ఆదివారం ఉదయం 7 గంటలకు టీపీసీసీ ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ మరియు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాదయాత్ర నిర్వహించనున్నట్లు జెబిఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు, కూకట్‌పల్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలపై చర్చించేందుకు ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



# ఆదివాసీల అభ్యున్నతికై న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

**చర్ల, మే16 (డిడి9 వార్త)** చర్ల మండల కేంద్రంలో శనివారం కలం శ్రీను అధ్యక్షతన గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయ కళాశాల వలన ఆదివాసీ యువత ఆదివాసీ భూములకు రక్షణగా ఉంటారని, ఆదివాసీ చట్టాలపై అవగాహన పెంచుకుంటారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నీచమైన రాజకీయ పార్టీలను బహిష్కరించాలని రాజకీయ పార్టీల వల్లనే ఆదివాసీ చట్టాలు అమలు కాకుండా అడ్డుపడేది రాజకీయ పార్టీలేనని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని మే 24న వాజేడు మండల కేంద్రంలో నిర్వహించబోయే ఆదివాసీ గర్జన సదస్సుకు ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటు చట్టాలైన 1/70, పీసా చట్టాలకు ఏజెన్సీ ప్రాంతంలోని వలస గిరిజనేతరులు తూట్లు పొడుస్తున్నారని ఆ చట్టాలను రెవెన్యూ అధికారులు ఎందుకు అమలు చేయలేకపోతున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. 1/70,పీసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయని అధికారులను మైదాన ప్రాంతానికి వెంటనే బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆదివాసీ ఎమ్మెల్యేలందరూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఇర్ప నాగేంద్ర బాబు, సప్కా సాగర్, కోరం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా కందుల రామ్ కిషోర్ ఎన్నిక



**వాజేడు, మే 16 (డీడీ9 వార్త):**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా కందుల రామ్ కిషోర్ నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ వాజేడు మండల కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపింది.

గత 12 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన కందుల రామ్ కిషోర్ అనేక పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు నాయకులు పేర్కొన్నారు. అలాగే పలువురు కార్యకర్తలను పార్టీలో చేర్పించడం, ఇద్దరు సర్పంచులు మరియు ఒక సొసైటీ డైరెక్టర్‌ను గెలిపించడంలో విశేష కృషి చేశారని తెలిపారు. పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్ష పదవిని అప్పగించడం పట్ల బీజేపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు సేవలు అందించాలని మండల కమిటీ ఆకాంక్షించింది.

# అడవిని వీడిన అన్నలకు చేయుత..!!

- **లొంగిపోయిన మావోయిస్టులకు రూ.55.60 లక్షల రివార్డులు**
- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ**
- **లొంగిపోయిన సభ్యులకు భరోసా కల్పించిన ఎస్పీ రోహిత్ రాజు**




**ఏటూర్ నాగారం క్రైమ్, మే 16 (డీడీ9 వార్త):**

మావోయిస్టు పార్టీలో పనిచేసి ఇటీవల లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన రివార్డులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం తన చేతుల మీదుగా అందజేశారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లొంగిపోయిన మాజీ మావోయిస్టులకు చెక్కుల రూపంలో మొత్తం రూ.55,60,000లను పంపిణీ చేశారు.

ఇటీవల పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ క్యాడర్లలోని 10 మంది సభ్యులకు ఈ నగదు సహాయం అందజేశారు. మావోయిస్టు పార్టీలో వారు నిర్వహించిన బాధ్యతలు, క్యాడర్ స్థాయిని ఆధారంగా చేసుకుని తెలంగాణ ప్రభుత్వం ఈ రివార్డులను ప్రకటించినట్లు అధికారులు తెలిపారు.

రివార్డులు అందుకున్న వారిలో ఒకరు స్టేట్ కమిటీ మెంబర్, ఒకరు డివిజనల్ కమిటీ మెంబర్, ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు, ఇద్దరు దళ సభ్యులు ఉన్నారు. అడవిని వీడి సాధారణ జీవితంలోకి రావాలని నిర్ణయించుకున్న వారికి ప్రభుత్వం చేయూతనంది

## జూన్ 2 లోపు ఉద్యమకారుల హామీలు అమలు చేయాలి

- **కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన కోసం కమిటీ వేసిందని విమర్శించిన టీఆర్ఎస్ నేత మనోజ గౌడ్**

హైదరాబాద్,మే 16,(డిడి9 వార్త):

ఉద్యమకారుల గుర్తింపు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కేవలం కాలయాపన కోసమేనని తెలంగాణ రక్షణ సేన నాయకులు మనోజ గౌడ్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీ పేరుతో కాలం గడపాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

శనివారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమకారులతో కలిసి తెలంగాణ రక్షణ సేన పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

ఉద్యమకారుల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మొదటి నుంచి పోరాటం చేస్తున్నారని మనోజ గౌడ్ పేర్కొన్నారు. ఉద్యమకారులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు భూపోరాటాలు కూడా నిర్వహించారని తెలిపారు. జూన్ 2 లోపు హామీలు అమలు చేయాలని కవిత ఇచ్చిన అల్టిమేటంతోనే ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని అన్నారు.

అయితే కమిటీలో మహిళలకు గానీ, కాంగ్రెసేతర ఉద్యమకారులకు గానీ స్థానం కల్పించకపోవడం దుర్మార్గమని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహిళలను అవమానించేలా వ్యవహరించారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసింది నిజమైన ఉద్యమకారుల కమిటీ కాదని, అది కాంగ్రెస్ కమిటీయేనని వ్యాఖ్యానించారు.

కమిటీ పేరుతో సమయం వృథా చేయకుండా ఉద్యమకారులకు హామీ ఇచ్చిన పెన్షన్లు, గుర్తింపు కార్డులు, స్థలాల పంపిణీ వంటి అంశాలపై జూన్ 2న స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ మీడియా సమావేశంలో టీఆర్ఎస్ మహిళా నేతలు అనిత చౌదరి, గీతా గౌడ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.






## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బండి రమేష్ హామీ

**కైతలాపూర్, మే 16,(డిడి9 వార్త ):**

డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, శ్రీహరి నగర్, ప్రగతి నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలో పీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మరియు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొన్నారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పాదయాత్రలో స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలిసి బండి రమేష్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అంజయ్య నగర్‌లో పార్కుల అభివృద్ధి, తాగునీటి సమస్య, కమిటీ హాల్ ఏర్పాటు, ట్రాఫిక్ సమస్యలు, గంజాయి మరియు మద్యం విక్రయాలపై స్థానికులు తమ సమస్యలను వివరించారు. అలాగే శ్రీహరి నగర్‌లో రోడ్డు డివైడర్ ఏర్పాటు, పవన్ నగర్‌లో పార్క్ ఫెన్సింగ్ మరియు చిల్డ్రన్స్ పార్క్, ప్రగతి నగర్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నాలాపై రాంప్ నిర్మించాలని ప్రజలు కోరారు. ప్రజల సమస్యలపై స్పందించిన బండి రమేష్‌సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలుమరియుస్థానికకాలనీవాసులు పెద్దసంఖ్యలోపాల్గొన్నారు.

## రాజకీయ పబ్లిసిటీ కోసమే బీఆర్ఎస్ 'వాక్ ఫర్ వాటర్

**రాజేంద్రనగర్ మే 16 డిడి 9 వార్త**

బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించిన "వాక్ ఫర్ వాటర్" పాదయాత్ర పూర్తిగా రాజకీయ లబ్ధి కోసం చేసిన కార్యక్రమమేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజల సమస్యలపై అవగాహన లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

శుక్రవారం కిస్మత్‌పూర్ వివేకానంద విగ్రహం నుంచి బండ్లగూడ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు కార్తీక్ రెడ్డి,స్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు.నియోజకవర్గ ప్రజలు కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలను తీసుకువచ్చి రెండు కిలోమీటర్ల రోడ్‌షో నిర్వహించి నీటి సమస్యపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.పది రోజులకు ఒకసారి మాత్రమే నీళ్లు వస్తున్నాయంటూ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు.ప్రతి కాలనీలో మూడు రోజులకు ఒకసారి,పాత గ్రామాల్లో రోజువారీగా నీటి సరఫరా జరుగుతోందని తెలిపారు.వాటర్ పైపులు దెబ్బతినడం,వాల్వ్ మరమ్మతులు, మోటార్లు కాలిపోవడం లేదా విద్యుత్ అంతరాయం వంటి సాంకేతిక సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే ఒకటి రెండు రోజుల ఆలస్యం జరుగుతుందని స్పష్టం చేశారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఎప్పటికప్పుడు హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.



## బోడుప్పల్ అభివృద్ధికి రూ.3 కోట్ల ఊపు

- **అంబేద్కర్ విగ్రహం నుంచి వరంగల్ ప్రధాన రహదారి వరకు విస్తరణ పనులకు నిధుల మంజూరు**
- **రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంబాలు త్వరలో తొలగింపు**
- **ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం – తోటకూర అజయ్ యాదవ్**

**బోడుప్పల్,మే 16,(డిడి9 వార్త):**

బోడుప్పల్ నగర అభివృద్ధిలో కీలకంగా భావిస్తున్న ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ ప్రధాన రహదారి వరకు ఉన్న రహదారి అభివృద్ధి పనులకు రూ.3 కోట్ల నిధులు మంజూరై టెండర్ల ప్రక్రియకు సిద్ధంగా ఉన్నట్లు మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ రహదారి సమస్య త్వరలో పరిష్కార దశకు చేరుకోనుంది.

అదే విధంగా బోడుప్పల్-చిలుకానగర్ రోడ్డు, బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల వరకు ఉన్న ప్రధాన రహదారి పనులు కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ప్రస్తుతం రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంబాల తొలగింపు పనులు త్వరలో చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కీర్ హరినాథ్ రెడ్డిలతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. నగర అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా వరంగల్ ప్రధాన రహదారి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఉన్న మార్గం ప్రజలకు నిత్య సమస్యగా మారిందని, ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని కీలక పనులు పూర్తయ్యాయని, మిగిలిన విద్యుత్ స్థంబాల తొలగింపు, ఏర్పాటు పనులు కూడా త్వరలో పూర్తి కానున్నాయని చెప్పారు. పనులు పూర్తయిన వెంటనే రహదారి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చి వేలాది మంది ప్రజలకు ఊరట కలిగించనుందని పేర్కొన్నారు.అలాగే బోడుప్పల్ నుండి చిలుకానగర్ వరకు, బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల వరకు వెళ్లే ప్రధాన రహదారులు అభివృద్ధి చెందడంతో పరిసర కాలనీల ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

పాలకవర్గం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు ముందుండి పని చేస్తానని, ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ స్పష్టం చేశారు.